మజ్లిస్‌తోనే అభివృద్ధి సాధ్యం



విజయనగర్‌కాలనీ: మజ్లిస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. విజయనగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో నాంపల్లి మజ్లిస్ అభ్యర్థి మాజీద్ హుస్సేన్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ఒవైసీ మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్‌ల మాటలను ప్రజలు నమ్మరన్నారు. అబద్ధాలతో కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను నట్టేట ముంచుతున్నాయన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం మజ్లిస్ పార్టీ అండగా ఉం డి అభివృద్ధి చేస్తుందన్నారు. మాజీద్ హుస్సేన్‌ను గెలిపిస్తే నాంపల్లి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడించాలి



ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి అనిల్

అబిడ్స్: నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని గోషామహల్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పి.అనిల్ పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేశారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ..పదేళ్లుగా నిరుద్యోగులను దగా, మోసం చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు తాను నిరుద్యోగుల పక్షాన నిలబడ్డానన్నారు. తనను గెలిపిస్తే నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతి నిరుద్యోగి బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు ముందుకు రావాలన్నారు.

'నిత్యసేవకుడినై కొనసాగుతా'



క్యారం ఆడుతూ ప్రచారం చేస్తున్న రమేష్

లంగర్‌హౌస్: పార్టీలు, కుల మతాలు తేడా లేకుండా ఎప్పటిలాగే అందరి ముందు ఉండి నిత్యసేవకుడిలా కొనసాగుతా అని కార్వాన్ నియోజకవర్గం స్వాతంత్ర అభ్యర్థి మాతంగి రమేష్ అన్నారు. లంగర్‌హౌస్‌కు చెందిన ఆయన క్యారంబోర్డు గుర్తుతో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరువాత స్థానం మెజార్టీ ఆయన పొందారు. ప్రస్తుతం వినూత్నంగా క్యారం ఆడుతూ, పిల్లలకు, పెద్దలకు క్యారం పోటీలు నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకుంటు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాతంగి రమేష్ మాట్లాడుతూ.. ఆపద అని తెలిస్తే చాలు పిలవకున్నా తాను ముందుండి సమస్యలను పరిష్కరించానన్నారు.

బీజేపీ బైక్ ర్యాలీ



చార్మినార్: బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పాతబస్తీ బీజేపీ అభ్యర్థులు ఆయా నియోజక వర్గం ఓటర్లను కోరారు. బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు శివ చంద్రగిరి ఆధ్వర్యంలో పాతబస్తీ గౌలిపురా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. చాంద్రాయణగుట్ట బీజేపీ అభ్యర్థి కొడి మహేందర్, బహదూర్‌పురా అభ్యర్థి వై.నరేష్, యాకుత్‌పురా అభ్యర్థి వీరేందర్ తదితరులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొని ఆయా ప్రాంతాల్లోని ఓటర్లను కలిసి బీజేపీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



చార్మినార్: నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తనకే ఓటు వేసి గెలిపించనున్నారని చార్మినార్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీ ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా ఆయన తన పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఈ ఎన్నికల్లో తనకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. తాను నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి స్థానిక ప్రాంతాల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

గోషామహల్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయం



ప్రార్థనలు చేస్తున్న నందకిశోర్ వ్యాస్, మోతే శోభన్‌రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్: గోషామహల్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ఆ పార్టీ పరిశీలకుడు మోతే శోభన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా నేతృత్వంలో బీఆర్‌ఎస్ గోషామహల్ అభ్యర్థి నందకిశోర్ బిలాల్‌తో కలిసి ఆయన రాంకోఠిలోని వెస్లీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా బీఆర్‌ఎస్ అభ్యర్థికి ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. రామ్‌చందర్‌రాజు పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో బీజేపీ బలపడింది



చార్మినార్: పాతబస్తీలో బీజేపీ మరింత బలపడిందని.. ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని బీజేపీ తెలంగాణ మైనార్టీ విభాగం ఇన్‌చార్జి షబానా మోమిన్, బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కొప్పుల రవీందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. ఆదివారం బహదూర్‌పురా బీజేపీ అభ్యర్థి వై.నరేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈవీఎంలో వై.నరేష్ సీరియల్ నెంబర్ ఉన్న స్థానాన్ని ఓటర్లకు చూపించి అవగాహన కల్పించారు.

రాజాసింగ్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ



అఫ్జల్‌గంజ్: గోషామహల్ బీజేపీ అభ్యర్థి రాజాసింగ్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు భీశ్వ ఓంప్రకాష్, కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ, లాల్‌సింగ్, శశికళ కృష్ణతో పాటు పలువురు నాయకులు ఈ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ..ప్రజాభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉండే రాజాసింగ్‌ను గెలిపించాలన్నారు.

జీఎన్ఐటీఎస్‌లో 'ది గ్రీన్ బిజ్ హాకథాన్'



హాకథాన్‌లో పాల్గొన్న టీమ్‌లతో అధ్యాపక బృందం

గోల్కొండ: వ్యర్థ పదార్థాలను నిర్వహణలో స్థిరమైన పరిష్కారాల దిశగా జరిగే ప్రయాణంలో 'ది గ్రీన్ బిజ్ హాకథాన్'ఒక మైలు రాయి అని ప్రతిభా భారతీ, నేచర్స్ బయో ప్లాస్టిక్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు ప్రతిభా భారతీ అన్నారు. షేక్‌పేట్ జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల ది గ్రీన్ బిజ్ హాకథాన్ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా హాకథాన్‌లో పాల్గొన్న వారికి మెడల్స్, ప్రశంసాపత్రాలు ఆదివారం కళాశాల ఆడిటోరియంలో అందజేశారు. వివిధ కళాశాలలకు చెందిన 122 మంది విద్యార్థి బృందాలు పాల్గొని 25 ఆవిష్కరణ పత్రాలను ప్రదర్శించారు. ప్రతిభా భారతీ మాట్లాడుతూ.. హాకథాన్‌లో వివిధ కళాశాలల విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. వరదరాజన్, రాజేందర్‌లాంబా లాంటి ప్రొఫెసర్‌లు పాల్గొని హాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థి బృందాలను ప్రశంసించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి, అకడామిక్స్ డీన్ డాక్టర్ కె.రామలింగారెడ్డి, డీన్ ఆఫ్ ఐఅండ్ఐ డాక్టర్ ఎస్.కల్యాణి, ఆర్‌అండ్‌డీ విభాగం డీన్ ఎం.సీత పాల్గొన్నారు.

లలిత సంగీతానికి అవి ఆభరణాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ వసుంధర

సుల్తాన్‌బజార్: కథ కవిత్వం, భావ సౌందర్యం లలిత సంగీతానికి ఆభరణాలని రాష్ట్ర ఖజాన లెక్కల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వసుంధ అన్నారు. ఆదివారం సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో, నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో జరిగిన 25వ ఏపీ సావిత్రి స్మారక లలిత సంగీత పోటీలను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో అనేక సందర్భాలకు లలిత సంగీతంలో పాటలు ఉన్నాయని అన్నారు. సురేఖ మూర్తి మాట్లాడుతూ..1995 నుంచి లలిత సంగీత పోటీలను నిర్వహిస్తూ యువ ఔత్సాహిక కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న నవ్యనాటక సమితి కృషి అభినందనీయమన్నారు. డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, డాక్టర్ నందూరి విద్యారణ్య స్వామి, రామారావు, వేమరాజు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



పురస్కార గ్రహీతలతో జస్టిస్ ఎస్.నంద తదితరులు

గన్‌ఫౌండ్రీ: ప్రతి ఒక్కరూ న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.నంద అన్నారు. ఆదివారం రవీంద్ర భారతిలో మెగాసిటీ నవకళావేదిక, మదర్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురికి న్యాయశ్రీ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను ఆకట్టుకున్నాయి. సైనిక్ సమతాదళ్ అధ్యక్షుడు భీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, మెగా సిటీ నవకళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

నేటి నుంచి దుప్కి పున్నమి జాతర

లంగర్‌హౌస్: త్రివేణి సంగంలో దుప్కి పున్నమి(కార్తీక పౌర్ణమి ముక్తి స్నానాల) జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. కార్తీక పౌర్ణమి ముక్తి స్నానాల (దుప్కి పున్నమి) జాతరకు త్రివేణి సంగం ముస్తాబయ్యింది. ముక్తి స్నానాల కోసం పవిత్రమైన కార్తీక మాసంలో సుదూరాలకు వెళ్లకుండ భాగ్యనగరంలోనే పుణ్యస్నానాలు చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తారు. ఈ సంవత్సరం కార్తీక స్నానాల జాతర పరమ శివుని పూజించే సోమవారం రోజు ఉండటంతో మరింత విశిష్టత సంతరించుకుంది. లంగర్ హౌస్‌లోని త్రివేణిసంగంలో పీఠాధిపతులు మహంత్ 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో ముక్తి స్నానాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

కాంగ్రెస్‌ను గెలిపించాలి



ప్రచారంలో బోయ నగేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట: ఆరు గ్యారంటీ పథకాలను చూసి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం అభ్యర్థి బోయ నగేష్ అన్నారు. చాంద్రాయణగుట్టలో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మీ పథకం ద్వారా నెలకు రూ.2500, గ్యాస్‌పై సబ్సిడీ, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. గృహజ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి మంచి జరిగిందన్నారు. పార్టీ నాయకుడు శ్యాంరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'రాజాసింగ్‌కు గుణపాఠం చెప్పాలి'



ప్రచారం చేస్తున్న దామోదర్‌గుప్తా నందకిశోర్ వ్యాస్ బిలాల్

అబిడ్స్: మతాల మధ్య చిచ్చుపెడుతూ ఓట్లు దండుకుంటున్న రాజాసింగ్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పేర్కొన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌తో కలిసి ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ప్రజలు ఎంతో చైతన్యవంతులయ్యారని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ఓటువేసి గెలిపిస్తే గోషామహల్ అన్ని రంగాల్లో అభివృద్ధి అవుతుందన్నారు. నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే మంత్రి కేటీఆర్ స్వయంగా గోషామహల్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తారన్నారు. పరమేశ్వరీ సింగ్, బల్‌వీర్ సింగ్, ఆనంద్‌సింగ్, నవనీత, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కార్వాన్‌లో బీజేపీ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి అమర్‌సింగ్

గోల్కొండ/లంగర్‌హౌస్: తెలంగాణను సీఎం కేసీఆర్ ఆగం చేశారని కార్వాన్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అమర్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆర్థికంగా చితికిపోయిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడి సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయలను అక్రమంగా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన కావాలంటే బీజేపీని గెలిపించాలని ఆయన అన్నారు.

మజ్లిస్ పార్టీకి చార్మినార్ కంచుకోట



దూద్‌బౌలి: చార్మినార్‌లో మజ్లిస్ పార్టీ అభ్యర్థి మీర్ జుల్ఫీకర్ అలీ విజయం ఖాయమని పురానాపూల్ డివిజన్ మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారాన్ని పురస్కరించుకుని నటరాజ్ ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యాంసుందర్ లోహ, అభ్యర్థి మీర్ జుల్ఫీకర్ అలీ తదితరులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీకి చార్మినార్ కంచుకోట లాంటిదని.. ఈ ఎన్నికల్లో ఆయన గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు.

అవినీతి బీజేపీకి చరమగీతం పాడాలి



మాట్లాడుతున్న చలపతిరావు, ప్రియాగుప్తా, అనిత, నందుకుమార్

అబిడ్స్: పదేళ్లుగా గోషామహల్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఇంటికి పంపాలని రాష్ట్ర బీఆర్‌ఎస్ కార్మిక విభాగం ఈఎస్ఐ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.చలపతిరావు పేర్కొన్నారు. ఆదివారం జాంబాగ్ పరిసర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు ప్రియాగుప్తా, అనిత, నందుకుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే గోషామహల్ గచ్చిబౌలి తరహాలో అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. అన్ని రంగాల్లో బీఆర్‌ఎస్ ప్రజల అభివృద్ధి కోరుతుందని ఆయన పేర్కొన్నారు.

అవకాశమిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వీరేందర్ బాబు యాదవ్

గౌలిపురా: యాకుత్‌పురా నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి నక్కబోయిన వీరేందర్ బాబు యాదవ్ గౌలిపురా డివిజన్‌లోని దానయ్యనగర్, వివేకనందనగర్, ఎస్సార్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మీతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి పరచలేదన్నారు. తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రఘుకాంత్, ఇ.సాయి సందీప్, యాదయ్య, ప్రేమ్, రేణుక, అశోక్, వెంకట్, రాజేశ్, సుమన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం

గోల్కొండ: ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యమని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గం అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజీరి అన్నారు. ఆదివారం ఆయన నానల్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కరపత్రాలను పంచిపెట్టారు. కాంగ్రెస్‌కు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ పెరుగుతుందని ఆయన అన్నారు. కార్వాన్‌ను అభివృద్ధి చేయాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నివాళులర్పిస్తున్న మిత్ర కృష్ణ

జియాగూడ: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం నేటికీ ఎంతో సమర్థవంతంగా అమలవుతుందని కార్వాన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ అన్నారు. ఆదివారం ఇమాంపురాలో నవభారత సంఘం అధ్యక్షుడు మదిర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సి.బాబు, వినయ్‌కుమార్, జశ్వంత్‌కుమార్, బాలకిషన్, మహేష్ బాబు పాల్గొన్నారు.

గెలిపిస్తే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తా



యాకుత్‌పురా: అన్ని వర్గాల ప్రజల ఆదరణతో తాను విజయం సాధిస్తానని బీఆర్‌ఎస్ యాకుత్‌పురా ఎమ్మెల్యే అభ్యర్థి సామా సుందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఈ ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోచ్చి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రచారంలో ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ సామా స్వప్న రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చార్మినార్‌లో కాంగ్రెస్‌ను గెలిపించండి



చార్మినార్: ఈ ఎన్నికల్లో చార్మినార్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోనీ శ్యాంరావు ముదిరాజ్ ఓటర్లను కోరారు. నాయకులు జగన్మోహన్, నందు, సునీల్, సయ్యద్ రహీం తదితరులతో కలిసి పలు బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. కరపత్రాలను పంచి పెట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చార్మినార్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పాదయాత్ర

చార్మినార్: దశాబ్దాలుగా చార్మినార్ నియోజకవర్గంలోని ఏ ఒక్క ప్రాంతం పూర్తిగా అభివృద్ధి జరగలేదని.. ఎక్కడ చూసినా వీధులన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయని చార్మినార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం తన అనుచరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఈ ఎన్నికలలో తనకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్



ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ

గోల్కొండ: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ టాప్ అని కార్వాన్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. ఆదివారం ఆయన కార్వాన్ గుడిమల్కాపూర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంచిపెట్టారు. నేడు తెలంగాణ విద్యా రంగంలో అగ్రగామిగా ఉందని ముఖ్యంగా వైద్య, విద్యా రంగంలో తెలంగాణకు ఏ రాష్ట్రం సాటి రాదని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు అరుణ్‌కుమార్, ఇమ్రాన్ ఆలీ ఖాన్, తదితరులున్నారు.

బహదూర్‌పురాలో మజ్లిస్ ప్రచారం

బహదూర్‌పురా: నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థి మహ్మద్ మోబీన్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్ది న్యూ సిటీతో పోటీపడే విధంగా చేస్తానన్నారు.

'బీజేపీ, బీఆర్‌ఎస్‌లను చిత్తుగా ఓడిస్తాం'



అబిడ్స్: ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్‌లను చిత్తుగా ఓడించాలని గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీతారావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించి ప్రచారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలను పలు విధాల దగా మోసం చేశాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. తనను గెలిపిస్తే ప్రతి ఇంటికి కర్ణాటక తరహాలో రూ.500 లకే సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామన్నారు.



నిజాం కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుంటున్న హైదరాబాద్ ఆర్డీవో, చాంద్రాయణగుట్ట రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యప్రకాష్.
- చాంద్రాయణగుట్ట

Format C-1

(for candidate to publish in News papers, TV)

Declaration about Criminal Cases (As per the Judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate: B.NAGESH Resident of H.No.18-1-292/A/47/A/7/1, Bhagath singh nagar, Uppuguda, Bandlaguda, Hyderabad, Telangana - 500053

Name of the Political Party : Indian National Congress

(Independent candidate should write "Independent" here)

Name of the Election : MEMBER OF LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : 67-CHANDRAYANGUTTA

I, **B.NAGESH**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl. No.	Name of Court	Case No.	Status of Case (s)	Section (s) of Acts concerned And brief description Of offence (s)
1	----	----	----	----

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of Order (s)	Description Of offence (s) & Punishment Imposed	Maximum Punishment Imposed
1.	XIV AC Metropolitan Magistrate Nampally, Hyderabad.	C.C No.1342/ 2016	Fine Amount of Rs. 1000/- Conviction dated. 11.02.2016

Sd/- B.NAGESH, 67-CHANDRAYANGUTTA